**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.28-03-2013న మధ్యాహ్నము గం.3.30 ని.లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

1/155- విజయవాడ నగరపాలక సంస్థ నందు జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్. ప్రాజెక్టు రూ.178.15 కోట్ల క్రింద రామలింగేశ్వర నగర్ నందు 20 ఎమ్.ఎల్.డి. సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంటు నిర్మాణము చేపట్టబడినది. సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంటునకు వెళ్లుటకు బి.టి. అప్రోచ్ రోడ్డు మరియు అంతర్గత రోడ్లునకు సి.సి. రోడ్లు నిర్మాణము చేయవలసియున్నది.

20 ఎమ్.ఎల్.డి. సీవరేజ్ ట్రీట్‌మెంటు ప్లాంటునకు బి.టి. అప్రోచ్ రోడ్డు మరియు అంతర్గత రోడ్డు నిర్మాణము నిమిత్తమై సి.సి. రోడ్లు నిర్మాణము చేయుటకు అంచనాలు రూ.40.63 లక్షలు మరియు సదరు అంచనాలు ఈ క్రింద పొందుపరచడమైనది.

| పని వివరము | అంచనా రూ.లక్షలలో |
|---|---|
| 1. రామలింగేశ్వర నగర్ నందు 20 యం.యల్.డి. ఎస్.టి.పి. కి బి.టి. రోడ్డు అప్రోచ్ రోడ్డు నిర్మాణము. | 22.53 |
| 2. రామలింగేశ్వర నగర్ నందు 20 యం.యల్.డి. ఎస్.టి.పి. కి అంతర్గత సి.సి. రోడ్డు నిర్మాణము. | 18.10 |
| మొత్తము | 40.63 |

సదరు అంచనా విలువ రూ.40.63 లక్షలు కార్పోరేషన్ జనరల్ నిధుల నుండి ఖర్చు చేయుటకు కౌన్సిల్ వారి అనుమతి కోరడమైనది. (ఆర్.సి.ఇ9-150949/2012)

2/156- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు బ్లింకర్లను పోలీసు శాఖ వారి సూచనల మేరకు ఏర్పాటు చేయుచూ నిర్వహించుట జరుగుచున్నది. ప్రస్తుతము వున్న సిగ్నల్స్, బ్లింకర్లు చాలా కాలము క్రితం ఏర్పాటు చేసినందున, వాటి విడిభాగములు దొరకనందున, మరియు నిర్వహణ ఖర్చు కూడ అధికమైనందున ఏ కంపెనీ వారు కూడ మరమ్మత్తులు చేపట్టుటకు ముందుకు రావటము లేదు. జిల్లా కలెక్టరు గారి అధ్యక్షతన జరుగు రోడ్డు భద్రతా సమన్వయ కమిటీ సమావేశముల యందు కూడ ట్రాఫిక్ సిగ్నల్స్ నిర్వహణ విషయములపై చర్చించుట జరుగుచున్నది. ట్రాఫిక్ పోలీసు వారు కూడ తరచుగా విజయవాడ నగరపాలక సంస్థ అధికారులపై ట్రాఫిక్ సిగ్నల్స్ నిర్వహణ గురించి ఒత్తిడి చేయుచున్నారు. పై కారణములు మాత్రమే కాకుండా నగరపాలక సంస్థ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా మరియు వీటియందు సాంకేతిక పరిజ్ఞానము గల సిబ్బందికూడ లేనందున ట్రాఫిక్ సిగ్నల్స్ నిర్వహణ చేయలేకపోవుట జరుగుచున్నది, అదియూనుగాక ప్రస్తుతము వున్న ట్రాఫిక్ సిగ్నల్స్ నిర్వహించుటకు ఏ ఇతర సంస్థల వారు కూడ అనాసక్తిని వ్యక్తపరచుట జరుగుచున్నది.

ఇందుపై అధికారుల ఆదేశముల మేరకు ప్రస్తుతము నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న 54 జంక్షన్లనందు గల సిగ్నల్స్, బ్లింకర్లు స్థానములో మరియు పోలీసు శాఖ వారు సూచించు ఇతర క్రొత్త ప్రదేశములనందు నూతన సాంకేతిక పద్ధతులతో వీడియో సర్వేలెన్సు కెమెరాలు మొదలగు వాటితో ట్రాఫిక్‌ను నియంత్రించుటకు పోలీసు శాఖ వారి సూచనలతో ఏర్పాటు చేయుటకుగాను Expression of Interest(EOI) ద్వారా నగరపాలక సంస్థకు ఆర్థికపరమైన భారము మరియు నిర్వహణ కూడా లేకుండా PPP పద్ధతితో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయుటకు కౌన్సిలు వారి ముందుంచిన ప్రతిపాదన ఆమోదము కొరకు సమర్పించటమైనది మరియు కౌన్సిల్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ, పట్టణ మరియు పురపాలక శాఖ అభివృద్ధి డిపార్ట్‌మెంట్‌కు తెలియపరచుటకు కోరడమైనది. (RC.E3-151717/2012)

3/157- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 నీటి సరఫరా విభాగములో తెళ్ళ ప్రసన్న కుమార్ అను వ్యక్తి కాంట్రాక్ట్ లేబరుగా పనిచేయుచూ ది.29-08-2012న సర్కిల్-1 చిట్టినగర్ దగ్గరలో శ్రీనివాసరావు వీధిలో పైపు లైను లీకేజి పనులు ముగించుకొని తిరిగి వస్తుండగా కె.టి. రోడ్డు నందు ప్రమాదవశాత్తు జరిగిన ప్రమాదములో మృతి చెందియున్నాడు. సదరు వ్యక్తి నగరపాలక సంస్థ నీటి సరఫరా విభాగములో జూలై-2007వ సంవత్సరము నుండి విధులు నిర్వర్తిస్తున్నాడు మరియు సదరు వ్యక్తి షెడ్యూలు కులమునకు చెందిన వారు మరియు నిరుపేద కుటుంబమునకు చెందిన వారు. ది.17-02-2012 తేదీన వివాహము జరిగినది. సదరు మరణించిన వ్యక్తి కుటుంబమునకు నివాస గృహము లేదు.

సదరు కాంట్రాక్టు లేబరు మరణించిన తరువాత అతని భార్య శ్రీమతి తెళ్ళ మానస, భర్త: (లేటు) తెళ్ళ ప్రసన్న కుమార్ అభ్యర్ధన మేరకు వారి కుటుంబ పరిస్థితిని బట్టి వారికి నగరపాలక సంస్థ నుండి ఈ క్రింద తెలుపబడిన అంశములు ప్రకటించినారు.

1. ప్రమాదవశాత్తు చనిపోయిన కాంట్రాక్టు లేబరు శ్రీ తెళ్ళ ప్రసన్న కుమార్ కుటుంబమునకు అనగా తన భార్య శ్రీమతి తెళ్ళ మానసకు నగరపాలక సంస్థ సాధారణ ఫండ్సు నుండి కాంపన్‌సేషన్ రూ.1,00,000/-లు ఆర్థిక సహాయం వెంటనే ఇచ్చుటకు.
2. సదరు చనిపోయిన వ్యక్తి స్థానములో కుటుంబములో ఒక వ్యక్తి అనగా భార్యను కాంట్రాక్టు లేబరుగా పని చేయుటకు అవకాశము కల్పించుట.
3. జక్కంపూడి ప్రాజెక్టు నందు పక్కా గృహమును శ్రీమతి తెళ్ళ మానస, భర్త: (లేటు) ప్రసన్న కుమార్ పేరు మీద కేటాయించుట.

కావున, లేటు శ్రీ తెళ్ళ ప్రసన్న కుమార్, కాంట్రాక్టు లేబరు నగరపాలక సంస్థలో విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు చనిపోయినందున మరియు షెడ్యూలు కులములో నిరుపేద కుటుంబమునకు చెందిన వారు మరియు సదరు కుటుంబము మొత్తము ప్రమాదవశాత్తు చనిపోయిన కాంట్రాక్టు లేబరుపై ఆధారపడినందున నగరపాలక సంస్థ నుండి తక్షణ సాయం అందించుటకు పై తెలుపబడిన అంశములు 1, 2, 3లు అమలుపరచుటకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు అధికారుల ముందుంచడమైనది. (Rc.E6-108455/2013).

4/158- జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం. నిధులతో డ్రైనేజి పంపింగ్ స్టేషన్లు 10 మరియు 2 సీవేజి ట్రీట్‌మెంట్ ప్లాంట్లు హడ్కో నిధులతో నిర్మించుట జరిగినది. సదరు ఆపరేషన్ మెయింటనెన్స్ చేయుటకు కమీషనరు గారి ఉత్తర్వులు సర్క్యులర్ మెమో నెం.11318/2004, dt.30.04.2012న 45 మందికి ఆమోదము తెలిపియున్నారు. ప్రస్తుతము మార్చి 2013 వరకు వీరిని టెండరు ద్వారా తీసుకొనుట జరిగినది.

ఈ సంవత్సరమునకు "ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ - IV సెక్షను నందు డి.పి.స్టేషను-10, మరియు 2 ఎస్.టి.పి.లు తదుపరి సివిల్ వర్క్సునకు సూపర్‌వైజ్ చేయుటకు ఒక సంవత్సరమునకు అనగా ఏప్రియల్ 2013 నుండి మార్చి 2014 వరకు కాంట్రాక్టరు వర్కర్లను (45 మంది) సప్లయి చేయుటకు" అంచనా రూ.49,18,000/- తయారు చేయడమైనది. ఈ మొత్తము జనరల్ ఫండ్సు నుండి ఖర్చు చేయుటకుగాను కౌన్సిల్ వారి ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందంచడమైనది. (Rc.E9-101239/2013)

5/159- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము లైలా తుఫాన్ నిధులు జి.ఓ.నెం.189, తేది: 08.06.10 ద్వారా రూ.396.41 లక్షలు మంజూరు చేసియున్నారు.

సదరు జి.ఓ. ఆదేశానుసారము పురపాలక సంచాలకులు విజయవాడ పశ్చిమ నియోజికవర్గంలో 13 పనులకు గాను రూ.197.11 లక్షలను కేటాయిస్తూ ఆర్.ఓ.సి.నెం.13328/10/ఎన్2-12 తేది:31.07.2010 ద్వారా పరిపాలనా అనుమతులు మంజూరు చేసినారు. సదరు 13 పనులు మొత్తము పూర్తి చేయగా ఇంకనూ 44.29 లక్షలు

మిగులు సొమ్ము కలిగియున్నది అని ఇ.ఇ., పి.హెచ్. విజయవాడ వారు వారి లెటర్ నెం.67/ లైలా గ్రాంట్ / డి2 / 2012-01, తేది. 24.12.12 ద్వారా తెలియపరచుచూ ఈ క్రింది ప్రతిపాదించిన నాలుగు పనులను కౌన్సిల్ తీర్మానము పంపవలసిందిగా విజయవాడ నగరపాలక సంస్థ కమీషనర్ గారిని కోరియున్నారు.

1. 49వ డివిజన్ పాత రాజరాజేశ్వరిపేట నందు మహంకాళి రోడ్డు 2వ వీధి నందు సి.సి.రోడ్డు మరియు సి.సి. డ్రైన్ నిర్మాణము కొరకు రూ.19.64 లక్షలు.

2. 49వ డివిజన్ నందు రాజరాజేశ్వరిపేట సాయిబాబా గుడి రోడ్డునకు సి.సి. రోడ్డు మరియు సి.సి. డ్రైయిన్ మరియు కల్వర్టు నిర్మించుటకు రూ. 5.75 లక్షలు.

3. 49వ డివిజన్ నందు రాజరాజేశ్వరిపేట నందు గల 35 యార్డ్స్ ప్లాట్లు నందు సి.సి.రోడ్డు మరియు డ్రైయిన్ మరియు కల్వర్టు నిర్మించుటకు రూ.11.17 లక్షలు.

4. 49వ డివిజన్ నందు రాజరాజేశ్వరిపేట నందు గల సాయిబాబా గుడి ఎదురు సందునకు సి.సి. రోడ్డు, సి.సి. డ్రైయిన్ మరియు కల్వర్టు నిర్మించుటకు రూ.7.71 లక్షలు.

కావున పైన తెలిపిన నాలుగు పనులకు కౌన్సిల్ తీర్మానమునకు ఆమోదము కొరకు కౌన్సిల్ ముందు ఉంచుతూ సమర్పించడమైనది. (ఆర్.సి.ఇ11-101435/2013)

6/160- విజయవాడ నగరపాలక సంస్థ నందు రాజీవ్ ఆవాస్ యోజన పథకము క్రింద దాల్ మిల్ ఏరియా స్లమ్ అభివృద్ధి పరుచుటకుగాను కేంద్ర ప్రభుత్వం వారు రూ.2013.42 లక్షలకు 3వ సెంట్రల్ శాంక్షనింగ్ మోనిటరింగ్ కమీటి (CSMC) మీటింగు నందు ఆమోదము తెలిపినారు. ఈ పథకము నందు ఈ క్రింది ముఖ్యాం శములకు ఆమోదము లభించినది.

| | | |
|---|---|---|
| 1) హౌసింగ్ | : | రూ.1127.84 లక్షలు |
| 2) ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ | : | రూ. 705.81 లక్షలు |
| 3) TPQC, PMC, DPR Preparation, Contengencies, Tender Premium | : | రూ. 179.77 లక్షలు |
| **మొత్తము** | : | **రూ 2013.42 లక్షలు** |

విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ తీర్మానము నెం.530, ది.18.09.2010 నందు రాజీవ్ ఆవాస్ యోజన పథకము యొక్క గైడ్ లైన్స్ ప్రకారము ఫైనాన్షియల్ షేరింగ్ విధానము GoI-50%, GoAP-20%, ULB-30% (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పనుల మీద) మరియు లబ్దిదారులు-30% (హౌసింగ్ పనుల మీద) భరించుటకు కౌన్సిల్ వారు తీర్మానము చేసినారు.

స్టేట్ లెవల్ స్టీరింగ్ కమీటి (SLSC) వారు ది.16.01.2012 న దాల్ మిల్ ఏరియా ప్రాజెక్టునకు పైన వివరించిన ఫైనాన్షియల్ షేరింగ్ విధానము ననుసరించి ఈ క్రింది విధముగా ఆమోదించినారు.

| Sl.No. | COMPONENT | Rs. in Lakhs | | | | |
|---|---|---|---|---|---|---|
| | | GoI (50%) | GOAP (20%) | ULB (30%) | BEN (30%) | TOTAL |
| 1 | HOUSING | 563.92 | 225.568 | 0 | 338.352 | 1127.84 |
| 2 | INFRA | 352.905 | 141.162 | 211.743 | 0 | 705.81 |
| 3 | TPQC, PMC, DPR Preparation, Contingencies, Tender Premium | 89.885 | 35.954 | 53.931 | 0 | 179.77 |
| | **TOTAL** | **1006.71** | **402.684** | **265.674** | **338.352** | **2013.42** |

కాని కేంద్ర ప్రభుత్వం వారు 3వ CSMC ది.11.09.2012 మీటింగు నందు ఆమోదించిన దాల్ మిల్ ఏరియా డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్(DPR) నందలి పైన వివరించిన 1 మరియు 2 అంశములలో అనగా హౌసింగ్ రూ.1127.84 లక్షలు మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రూ.705.81 లక్షలు పనుల మీద 50% నిధులు అనగా రూ.903.33 లక్షలు మంజూరు చేయుటకు నిర్ణయించినారు. 3వ అంశము అయిన TPQC, PMC, DPR Preparation, Contengencies, Tender Premium లకు కేంద్ర ప్రభుత్వం వారు నిధులు మంజూరు చేయుటకు నిరాకరించినారు.

మరియు MD, MEPMA వారి లేఖ నెం.603/ 2011/c/RAY Dt. 23.01.2013 లో వివరించిన ప్రకారము, కేంద్ర ప్రభుత్వం వారు మంజూరు చేసిన రూ.903.33 లక్షలకు మ్యాచింగ్ గ్రాంట్‌గా రాష్ట్ర ప్రభుత్వం వారు 20% అనగా రూ.361.33 లక్షలు మంజూరు చేయదలచినారు. మరియు, మిగిలిన ప్రాజెక్ట్ విలువ రూ.748.76 లక్షల నందు (2013.42 - 903.33 - 361.33 = 748.76), లబ్దిదారులు హౌసింగ్ నందు రూ.338.35 లక్షలు భరించగా మిగిలిన రూ.410.41 లక్షలను (మౌళిక సదుపాయాలు మరియు TPQC, PMC, DPR Preparation, Contingencies, Tender Premium) కార్పోరేషన్ వారిని భరించవలసినదిగా కోరినారు.

కావున మొత్తము ప్రాజెక్ట్ విలువ రూ.2013.42 లక్షలు నందు కేంద్ర ప్రభుత్వం వారు రూ.903.33 లక్షలు మరియు రాష్ట్ర ప్రభుత్వం వారు రూ.361.33 లక్షలు మంజూరు చేయగా లబ్దిదారులు హౌసింగ్ నందు రూ.338.35 లక్షలు భరించగా మిగిలిన రూ.410.41 లక్షలను, మౌళిక సదుపాయాలు మరియు TPQC, PMC, DPR Preparation, Contingencies, Tender Premium కొరకై కార్పోరేషన్ వారు భరించవలసి ఉన్నది. ఈ పద్దతిన కార్పోరేషన్ వారు భరించవలసిన 30% వాటా (రూ.265.67 లక్షలు) బదులుగా 46.34% వాటా రూ.410.41 లక్షలు భరించవలసి ఉన్నది. హౌసింగ్ భాగము మినహాయించగా మిగిలినా ప్రాజెక్ట్ విలువ (2013.42 - 1127.84 = 885.58) మీద భరించవలసిన కార్పోరేషన్ వాటా 30% నుండి 46.34% వరకు పెరిగినది.

కావున పైన వివరించిన ప్రకారము రాజీవ్ ఆవాస్ యోజన పథకము క్రింద దాల్ మిల్ ఏరియా స్లమ్ అభివృద్ధి పరుచుటకుగాను కేంద్ర ప్రభుత్వం వారు ఆమోదించిన రూ.2013.42 లక్షలలో కార్పోరేషన్ ద్వారా 46.34% వాటా వచ్చిన మొత్తము అనగా రూ.410.41 లక్షలు మౌళిక సదుపాయాలు మరియు TPQC, PMC, DPR Preparation, Contingencies, Tender Premium లను భరించుట కొరకై కౌన్సిల్ వారి ఆమోదము కోరడమైనది. (Rc.E14-143155/2010)

7/161- విజయవాడ నగరపాలక సంస్థ నందు రాజీవ్ ఆవాస్ యోజన పథకము క్రింద యస్.యస్.సి. బోస్ నగర్ స్లమ్ అభివృద్ధిపరుచుటకుగాను కేంద్ర ప్రభుత్వం వారు రూ.7617.57 లక్షలకు 4వ సెంట్రల్ శాంక్షనింగ్ మోనిటరింగ్ కమీటి (CSMC) మీటింగు నందు ఆమోదము తెలిపినారు. ఈ పథకము నందు ఈ క్రింది ముఖ్యాంశములకు ఆమోదము లభించినది.

| | | |
|---|---|---|
| 1) హౌసింగ్ | : | రూ. 6184.69 లక్షలు |
| 2) ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ | : | రూ. 1076.91 లక్షలు |
| 3) TPQC, PMC, DPR Preparation, Contengencies, | : | రూ. 355.97 లక్షలు |
| **మొత్తము** | : | **రూ 7617.57 లక్షలు** |

విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ తీర్మానము నెం.530 ది.18.09.2010 నందు రాజీవ్ ఆవాస్ యోజన పథకము యొక్క గైడ్ లైన్స్ ప్రకారము ఫైనాన్షియల్ షేరింగ్ విధానము GoI-50%, GoAP-20%, ULB-30% (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పనుల మీద) మరియు లబ్దిదారులు-30% (హౌసింగ్ పనుల మీద) భరించుటకు కౌన్సిల్ వారు తీర్మానము చేసినారు.

స్టేట్ లెవల్ స్టీరింగ్ కమీటి (SLSC) వారు ది.16.01.2012 న దాల్ మిల్ ఏరియా ప్రోజెక్ట్ నకు పైన వివరించిన ఫైనాన్షియల్ షేరింగ్ విధానము ననుసరించి ఈ క్రింది విధముగా ఆమోదించినారు.

| Sl. No. | COMPONENT | Rs. in Lakhs | | | | |
|---|---|---|---|---|---|---|
| | | GoI (50%) | GOAP (20%) | ULB (30%) | BEN (30%) | TOTAL |
| 1 | HOUSING | 3092.34 | 1236.94 | 0 | 1855.41 | 6184.69 |
| 2 | INFRA | 538.46 | 215.38 | 323.07 | 0 | 1076.91 |
| 3 | TPQC, PMC, DPR Preparation, Contingencies | 177.99 | 71.19 | 106.79 | 0 | 355.97 |
| | **TOTAL** | 3808.79 | 1523.51 | 429.86 | 1855.41 | 7617.57 |

కాని కేంద్ర ప్రభుత్వం వారు 4వ CSMC ది.05.12.2012 మీటింగు నందు ఆమోదించిన యస్.యస్.సి బోస్ నగర్ డిటైల్డ్ ప్రోజెక్ట్ రిపోర్ట్(DPR) నందలి పైన వివరించిన 1 మరియు 2 అంశములలో అనగా హౌసింగ్ రూ.6184.69 లక్షలు మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రూ.1076.91 లక్షలు పనుల మీద 50% నిధులు అనగా రూ.3628.36 లక్షలు మంజూరు చేయుటకు నిర్ణయించినారు. 3వ అంశము అయిన TPQC, PMC, DPR Preparation, Contengencies లకు కేంద్ర ప్రభుత్వం వారు నిధులు మంజూరు చేయుటకు నిరాకరించినారు.

మరియు MD, MEPMA వారి లేఖ నెం.603/ 2011/c/RAY Dt. 30.01.2013 లో వివరించిన ప్రకారము, కేంద్ర ప్రభుత్వం వారు మంజూరు చేసిన రూ.3628.36 లక్షలకు మ్యాచింగ్ గ్రాంట్‌గా రాష్ట్ర ప్రభుత్వం వారు 20% అనగా రూ.1451.34 లక్షలు మంజూరు చేయదలచినారు. మరియు, మిగిలిన ప్రోజెక్ట్ విలువ రూ. 2537.87 లక్షల నందు (7617.57 - 3626.36 - 1451.34 = 2537.87), లబ్దిదారులు హౌసింగ్ నందు రూ.1855.41 లక్షలు భరించగా మిగిలిన రూ.682.46 లక్షలను (మౌళిక సదుపాయాలు మరియు TPQC, PMC, DPR Preparation, Contingencies) కార్పోరేషన్ వారిని భరించవలసినదిగా కోరినారు.

కావున మొత్తము ప్రోజెక్ట్ విలువ రూ. 7617.57 లక్షలు నందు కేంద్ర ప్రభుత్వం వారు రూ.3628.36 లక్షలు మరియు రాష్ట్ర ప్రభుత్వం వారు రూ.1451.34 లక్షలు మంజూరు చేయుగా లబ్దిదారులు హౌసింగ్ నందు రూ.1855.41 లక్షలు భరించగా మిగిలిన రూ.682.46 లక్షలను, మౌళిక సదుపాయాలు మరియు TPQC, PMC, DPR Preparation, Contingencies

కొర్కై కార్పొరేషన్ వారు భరించవలసి ఉన్నది. ఈ పద్ధతిన కార్పోరేషన్ వారు భరించవలసిన 30% వాటా (రూ.429.86 లక్షలు) బదులుగా 47.63% వాటా రూ.682.46 లక్షలు భరించవలసి ఉన్నది. హౌసింగ్ భాగము మినహాయించగా మిగిలినా ప్రోజెక్ట్ విలువ (7617.57 - 6184.69 = 1432.88) మీద భరించవలసిన కార్పోరేషన్ వాటా 30% నుండి 47.63% వరకు పెరిగినది.

కావున పైన వివరించిన ప్రకారము రాజీవ్ ఆవాస్ యోజన పథకము క్రింద యన్.యస్.సి బోస్ నగర్ స్లమ్ అభివృద్ధి పరుచుటకుగాను కేంద్ర ప్రభుత్వం వారు ఆమోదించిన రూ.7617.57 లక్షల లో కార్పోరేషన్ ద్వారా 47.63% వాటా వచ్చిన మొత్తము అనగా రూ.682.46 లక్షలు మౌళిక సదుపాయాలు మరియు TPQC, PMC, DPR Preparation, Contingencies లను భరించుట కొర్కై కౌన్సిల్ వారి ఆమోదము కోరడమైనది.
(Rc.E14-143155/2010)

8/162- శ్రీమతి పర్వీన్, గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్‌లో ఆనందపేట ఉర్దూ ప్రైమరీ స్కూల్ నందు ఎస్.జి.టి. (ఉర్దూ) గా పనిచేయుచున్నారని, తన భర్త ఎం.డి.కె. మిర్జావలి, విజయవాడ సమీపములో ప్రభుత్వ ఉద్యోగము చేయుచున్నారని తన పిల్లల ఆలనాపాలన చూచుకొనుటకు మరియు ఉద్యోగ ధర్మము నెరవేర్చుటకు తనను దయతో విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్‌కు స్పౌస్ కేసు బదిలీ చేయవలసినదిగా కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాదుకు అర్జీ పెట్టియున్నారు. అందుపై కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు సంబంధిత పోస్టు యొక్క ఖాళీలు, కౌన్సిల్ తీర్మానము మరియు ఇతర రిమార్కులు కోరియున్నారు. ఇందుపై తెలియజేయుట ఏమనగా విజయవాడ నగరపాలక సంస్థ నందు 14 SGT (Urdu) పోస్టులు ఖాళీగా వున్నవి.

కావున, గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్‌లో ఆనందపేట ఉర్దూ ప్రైమరీ స్కూలు నందు ఎస్.జి.టి. (ఉర్దూ) గా పనిచేయుచున్న శ్రీమతి పర్వీన్‌ను విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్‌కు స్పౌస్ కేసు బదిలీపై వచ్చుటకుగాను కౌన్సిల్ వారి నిరభ్యంతరము మంజూరు కొరకు ఉంచబడిన కార్యాలయపు సూచన చదివి వినిపించడమైనది.
(ఆర్.సి.కె2-119029/11).

9/163- విజయవాడ నగరములో అజిత్‌సింగ్ నగర్, కె.ఎల్.రావు నగర్‌లలో నగరపాలక సంస్థచే కేటాయించబడిన ప్లాటుల రిజిస్ట్రేషన్స్ విషయమై ప్రభుత్వము వారు తమ మెమో నెం.81455, ది.23-6-97లో ప్రభుత్వము వారు జారీ చేసిన జి.ఓ. నెం.452 (రెవెన్యూ), ది.8-5-87లో ఎటువంటి కటాఫ్ డేట్ (Cut-off date) లేనందున, రిజిస్ట్రేషన్ చేయవలసినదిగా ఆదేశించియున్నారు. ఇందుపై కౌన్సిల్ వారు తమ తీర్మానము నెం.105, ది.27-7-98 మరియు కౌన్సిల్ తీర్మానము నెం.180, ది.31-10-2009 ప్రకారము అజిత్‌సింగ్ నగర్‌తోపాటు వడ్డెర కాలనీలో కూడా కేటాయింపుదారునకు చ.గ. రూ.5/-లు చొప్పున, కొనుగోలుదారునకు చ.గ.నకు రూ.10/-లు చొప్పున వసూలుచేసి రిజిష్టరు చేయవలసినదిగా తీర్మానము ఆమోదించియున్నారు. సదరు తీర్మానాలు, ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారము రిజిస్ట్రేషన్ చేయబడుచున్నవి.

ఇందుపై తెలియజేయునది, అజిత్‌సింగ్ నగర్, కె.ఎల్.రావు నగర్‌లలోని ప్లాటుల రిజిస్ట్రేషన్ కొరకు గతములోని ప్రభుత్వ ఉత్తర్వులు మరియు గతములోని కౌన్సిల్ తీర్మానముల ప్రకారము వసూలు చేస్తున్న చ.గ.కు రూ.5/-లు (కేటాయింపుదారు), రూ.10/-లు (కొనుగోలుదారు) రేటులు అక్కడ వున్న మార్కెట్ రేటులపై చాలా తక్కుగా వున్నవి.

కావున, అజిత్‌సింగ్ నగర్, కె.ఎల్.రావు నగర్ మరియు వడ్డెర కాలనీలలో గతములోని ప్రభుత్వ ఉత్తర్వులు, కౌన్సిల్ తీర్మానముల ప్రకారము వసూలు చేస్తున్న చ.గ.కు రూ.5/-లు మరియు రూ.10/-లు రేటులను పెంచుచూ రూ.5/-లు చ.గ. రేటును (కేటాయింపుదారు) రూ.100/-లుగా, రూ.10/-లు చ.గ. రేటును (కొనుగోలుదారు) రూ.200/-లు గా పెంపుదల చేయుటకు ప్రతిపాదించడమైనది.

కావున అజిత్‌సింగ్ నగర్, కె.ఎల్.రావు నగర్ మరియు వడ్డెర కాలనీలలో గతము నుండి వసూలు చేయుచున్న చ.గ. రూ.5/-లు (కేటాయింపుదారు) రేటును రూ.100/-లుగా, రూ.10/-లు (కొనుగోలుదారు) రేటును రూ.200/-లుగా పెంచుచూ ప్రభుత్వము వారికి ఉత్తర్వుల కొరకు పంపుటకు కౌన్సిల్ వారి నిర్ణయము కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి1-61771/06)

10/164- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన కోర్టు కేసులు హై కోర్టు, ఆంధ్రప్రదేశ్ పరిపాలన ట్రిబ్యునల్, హైదరాబాదు నందు వాదించుటకుగాను శ్రీమతి జి. ఝాన్సి, అడ్వకేటును, స్టాండింగ్ కౌన్సిలుగా 3 సంవత్సరముల కాలము నియమించుచూ జారీ చేసిన గవర్నమెంట్ మెమో నెం.1449/LSP/A/2005, Law Dept., తేది.30.05.2005 ను చదవడమైనది.

తదుపరి, శ్రీమతి జి.ఝాన్సి, స్టాండింగ్ కౌన్సిల్ వారి పదవీ కాలము ది.12.06.2008 తేదితో ముగిసినందున క్రొత్త స్టాండింగ్ కౌన్సిల్‌ను నియమించవలసినదిగా ప్రభుత్వము వారిని కోరగా, ప్రభుత్వము వారు జి.ఒ.ఆర్.టి. నెం.951, తేది.15.06.2009 నందు తదుపరి ఉత్తర్వులు వచ్చు వరకు శ్రీమతి జి.ఝాన్సి, అడ్వకేటు మరియు స్టాండింగ్ కౌన్సిల్ వారిని కంటిన్యూ చేయుచూ ఇచ్చిన జి.ఒ.ను రికార్డు చేసిన సి.ఆర్.నెం.140, తేది.06.08.2009 ను చదవడమైనది.

అందుపై, విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన కోర్టు కేసులు హైదరాబాదు నందు గల హైకోర్టు నందు వాదించుటకు మాత్రమే శ్రీ టి.బాలస్వామి, అడ్వకేటు గారిని, స్టాండింగ్ కౌన్సిలుగా నియమించుచూ, ఛార్జ్ తీసుకొనిననాటి నుండి 3 సంవత్సరములు లేక సర్వీసెస్ నుండి తొలగించునప్పటి వరకు ఏది ముందయితే అప్పటి వరకు నియమించుచూ మరియు జి.ఓ.ఆర్‌టి. నెం.798, తేది. 2007 ప్రకారము అడ్వకేటు ఫీజులు చెల్లించుటకుగాను ఇచ్చిన జి.ఒ.ఆర్.టి. నెం.1883, తేది.18.10.2012 ప్రభుత్వము వారి ఉత్తర్వులను రికార్డు చేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచడమైనది. (ఆర్.సి.యల్3-137899/11)

11/165- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము ఉద్యోగులు, కార్మికులు మరియు యితరులు వారి యొక్క ఆదాయముల ప్రకారము ప్రభుత్వ ఉత్తర్వులలో సూచించిన ప్రకారము వృత్తి పన్ను వసూలు చేయుట జరుగుచున్నది.

ది జనరల్ సెక్రటరీ, విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ వారు ది.14-03-2013 గల లేఖలో ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము నెలవారీ జీతములు, వేతనములు రూ.15,000/-ల వరకు తీసుకొనువారి యొక్క జీతములు, వేతనముల నుండి వృత్తి పన్ను వసూలును మినహాయింపు యిచ్చినట్లు, కావున సదరు మినహాయింపును అమలుచేసి వారి వద్ద నుండి వృత్తి పన్ను వసూలును నిలుపుదల చేయవలసినదిగా కోరిరి. తన లేఖతో ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్. నెం.82, తేది: 4-2-2013 రెవిన్యూ (సి.టి.IV) డిపార్టుమెంటు వారి ఉత్తర్వుల నకలు జతపరచినారు.

సదరు ఉత్తర్వులు పరిశీలించిన మీదట, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము నెలవారీ జీతములు, వేతనములు రూ.15,000/-ల వరకు తీసుకొనువారి నుండి వృత్తి పన్ను వసూలును మినహాయింపు యిచ్చినట్లు తెలియుచున్నది. సదరు ప్రభుత్వ ఉత్తర్వులను కౌన్సిల్ నందు రికార్డు చేయుటకును మరియు సదరు ప్రభుత్వ ఉత్తర్వులలో తెలియజేయబడిన ప్రకారము విజయవాడ నగర పరిధిలో అమలు చేయుటకునూ, విజయవాడ నగరపాలక సంస్థ సిబ్బంది, కార్మికులు, ఉద్యోగులకు నెలవారీ చెల్లించు వేతనములు, జీతములు రూ.15,000/-ల వరకు పొందువారి యొక్క జీతములు, వేతనముల నుండి వృత్తి పన్ను మినహాయింపును నిలుపుదల చేయుటకును కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి. బి1-114116/2013)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు:- అందరు అధికారులకు,
,, కమీషనరు గారికి,
,, నోటీసు బోర్డునకు.

**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.30-03-2013న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశము.**

1/166- విజయవాడ నగరపాలక సంస్థ నందు 10,48,240 మంది జనాభాకి రక్షిత మంచినీరు సరఫరా చేయబడుచున్నది. నగరపాలక సంస్థకు మంచినీటి సరఫరా నిమిత్తము, 2012-13 సంవత్సరానికిగాను రూ.2933 లక్షలు ఖర్చు అగుచున్నది. ప్రస్తుతము సదరు నీటి సరఫరా నుండి రూ.1150 లక్షలు ఆదాయము వచ్చుచున్నది. ప్రస్తుత నిర్వహణ ఖర్చు ప్రస్తుత ఆదాయము కంటే రూ.1783 లక్షలు ఎక్కువగా వున్నది. ఈ అదనపు ఖర్చు నగరపాలక సంస్థ బడ్జెట్ నుండి ఖర్చు పెట్టవలసివస్తున్నది.

విజయవాడ పట్టణము నందు నీటి సరఫరా అభివృద్ధి నిమిత్తము JNNURM పథకము నందు రిజర్వాయర్లు, పంపింగ్ లైన్లు, డిస్ట్రిబ్యూషన్ లైన్లు క్రొత్తగా ఏర్పాటుచేసి నీటి సరఫరా అభివృద్ధి చేయడమైనది. ప్రస్తుతము నీటి సరఫరా చేయుటకు నగరపాలక సంస్థకు ఆదాయము కంటే ఖర్చు 115% అధికముగా వున్నది. సదరు ఖర్చు 2004వ సం.ము నుండి 2012వ సం.ములోపు విద్యుత్ ఛార్జీల పెంపు, సిబ్బంది జీత భత్యములు, కెమికల్ కాస్ట్ మరియు మంచి నీటి నిర్వహణ, భారీగా పెరుగుట వలన ఆదాయ-వ్యయ వ్యత్యాసము కూడా భారీగా పెరిగినది. అదే విధముగా భూగర్భ డ్రైనేజి యొక్క ఖర్చు 2011-12 సంవత్సరమునకుగాను రూ.702.00 లక్షలు అవగా, ఆదాయము మాత్రము రూ.261.00 లక్షలు వచ్చినది, దీని వలన దాదాపు రూ.441.00 లక్షల లోటు ఏర్పడినది. JNNURM పథకం పూర్తియిన పిదప 33 డ్రైనేజి పంపింగ్ స్టేషనులు, 8 ఎస్.టి.పి.లు, 750 కిలో మీటర్లు సీవరేజ్ నెట్ వర్కు వినియోగములోనికి వచ్చును. ఇవి పూర్తి అయిన పిదప, నిర్వహణ ఖర్చు మరింతగా పెరుగును.

విజయవాడ నగరపాలక సంస్థ ప్రస్తుతము అమలులో వున్న స్లాబ్ రేట్లు గత 2004 సంవత్సరము నుండి మార్పు చేసియుండలేదు. ప్రస్తుతము నగర జనాభా దృష్ట్యా సురక్షిత మంచి నీరు అందించుటకు అగు ఖర్చు నగరపాలక సంస్థపై అదనపు భారము పడుచున్నందున, ప్రస్తుతము అమలులో వున్న మంచినీటి కుళాయి, డ్రైనేజ్ కనెక్షన్ ఛార్జీలు మరియు టారీఫ్ స్లాబ్ రేట్లు మార్పు చేయుటకు, కమీషనరు గారు తగిన చర్యలు తీసుకొనుటకు ఆమోదము కొరకు కార్పోరేషన్ వారి ముందుంచబడినది.
(ఆర్.సి.E-6-123772/2012)

సెక్రటరీ ఇన్‌చార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
కలెక్టరు, కృష్ణా వారికి.
నకలు:- అందరు అధికారులకు,
,, కమీషనరు గారికి,
,, నోటీసు బోర్డునకు.

**విజయవాడ నగరపాలక సంస్థ 2012-2013 సంవత్సరమునకు సవరించిన బడ్జెట్ అంచనాలు మరియు 2013-2014 సంవత్సరమునకు బడ్జెట్ అంచనాలపై కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.30-03-2013న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశము.**

1/167 - విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ ప్రాథమిక మరియు ఉన్నత విద్యా నిధులు కమీషనరు గారిచే 2012-2013 సంవత్సరమునకు సవరించిన బడ్జెట్ అంచనాలు మరియు 2013-2014 సంవత్సరమునకు బడ్జెట్ అంచనాలు తయారు చేయబడి, ఇందుతో ఉంచబడిన ఆదాయ, వ్యయముల పట్టిక ప్రకారము స్థాయీ సంఘము వారిచే ది.28-03-2013 తేదీ గల తీర్మానము నెం.1/1296 నందు ఆమోదించబడిన బడ్జెట్ అంచనాలను కార్పోరేషన్ చట్టము నందలి సెక్షను-185 ననుసరించి కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.

(ఆర్.సి.బి19- 146833 / 2012).

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టర్, కృష్ణా వారికి.

నకలు:- అందరు అధికారులకు,
" కమీషనరు గారి టేబులునకు.
" నోటీసు బోర్డునకు.

## పు ర ప రి పా ల నా శా ఖ

శ్రీ బి.వి.ఎస్. నాగరాజు,
అక్కౌంటెంటు మరియు
సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ వారి నుండి.

టు
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.

ఆర్యా,

విషయము :- సమావేశములు - కౌన్సిల్ సమావేశము - తీర్మానములు - పంపుట - గురించి.

-:-

దీ.28-03-2013న మరియు దీ.30-03-2013న జరిగిన కౌన్సిల్ సాధారణ మరియు దీ.30-03-2013న జరిగిన ప్రత్యేక (బడ్జెట్) సమావేశపు తీర్మానములు ఇందుతో పంపడమైనది.

భ వ దీ య,

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు
,, కమీషనరు గారికి.

సెక్రటరీ ఇన్‌చార్జి

### <u>దీ.28-03-2013 న జరిగిన కౌన్సిల్ తీర్మానములు</u>

1/155 -- ఆమోదించుచూ, 2013-2014 బడ్జెట్ నుండి చేపట్టుటకు తీర్మానించడమైనది.

2/156 నుండి 9/163 వరకు } ఆమోదించడమైనది.

10/164 మరియు 11/165 } రికార్డు చేయడమైనది.

### <u>దీ.30-03-2013 న జరిగిన కౌన్సిల్ తీర్మానములు</u>

1/166 -- ఆమోదించటమైనది.

### <u>దీ.30-03-2013 న జరిగిన కౌన్సిల్ ప్రత్యేక (బడ్జెట్) సమావేశపు తీర్మానము</u>

1/167 -- ఆమోదించటమైనది.

సం./- బి.వి.ఎస్. నాగరాజు,
అక్కౌంటెంటు మరియు
సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.

సం./- డా.బుద్ధ ప్రకాష్ యం.జ్యోతి,
ప్రత్యేక అధికారి,
విజయవాడ నగరపాలక సంస్థ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా.

// నకలు //

సెక్రటరీ ఇన్‌చార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.